ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మేనిఫెస్టో
హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు, శ్రేణులు
పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్న బీఆర్ఎస్

బీఆర్ఎస్ 'తీన్మార్' పక్కా

అన్నపురెడ్డిపల్లి : స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

అశ్వారావుపేట : తారాజువ్వలు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దమ్మపేటలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయలు

అశ్వారావుపేట, అక్టోబర్ 15: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు అత్యధిక మెజారిటీ సాధిస్తామని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి, కాసాని చంద్రమోహన్, సత్యవరపు సంపూర్ణ ధీమా వ్యక్తం చేశారు. సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని అన్నారు. సీఎం కేసీఆర్ ఆదివారం బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటనతో పాటు ఎమ్మెల్యే మెచ్చాకు బీ-ఫాం అందజేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పటాకులు కాల్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు, రైతులు, యువత సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ మేనిఫెస్టో విడుదల చేశార అన్నారు. నాయకులు జుజ్జూరి వెంకన్న బాబు, సంకా ప్రసాద్, తాడేపల్లి రవి, లింగిశెట్టి వెంకటేశ్వరరావు, తాళం సూరి, చందా లక్ష్మీనర్సు, కంచర్ల సత్యనారాయణ, రమేశ్, నవీన్, చిప్పనపల్లి బజార్, నక్కా రాంబాబు, నార్లపాటి సుదర్శన్, కలకోటి సత్యనారాయణ, ధర్మ పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 15: రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో బాంబులు కాల్చి, మిఠాయిల పంపిణీ చేసి సంబురాలు జరుపుకొన్నారు. జై బీఆర్ఎస్, జై కేసీఆర్, జై కేటీఆర్ నినాదాలు చేశారు. కొత్తూరి వెంకటేశ్వరరావు, భూపతి నరసింహారావు, లక్ష్మణరావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, రాంబాబు, రామకృష్ణ, అప్పారావు, రాఘవులు పాల్గొన్నారు.

ములకలపల్లిలో బీఆర్ఎస్ నాయకుల నినాదాలు

ములకలపల్లి, అక్టోబర్ 15: బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంబరాలు చేశారు. ప్రధాన సెంటర్‌లో పటాకులు పేల్చి నినాదాలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్, శెనగపాటి సీతారాములు, మెహరామణి, సర్పంచ్‌లు కారం సుధీర్, నాగరాజు, సుందర్‌రావు, పుష్పాల సాయి, మస్తాన్, హరీశ్, ప్రకాశ్, బిక్కుమళ్ల సుధాకర్, గూడపాటి సురేశ్, ప్రసాద్, నగేశ్, నరేశ్, సాయికుమార్, విష్ణు, వినోద్‌కుమార్, చిరంజీవి పాల్గొన్నారు.

చంద్రుగొండ, అక్టోబర్ 15: మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం కేసీఆర్ మానిఫెస్టోను తయారు చేశారని అన్నారు. దార వెంకటేశ్వరరావు(దారా బాబు), ఉన్నం నాగరాజు, గుగులోత్ రమేశ్, చాపలమడుగు రామరాజు, గాలం రవి, సుంకర రామారావు, గుగులోత్ ప్రవీణ్ ప్రకాశ్, సయ్యద్ యాకూబ్, మల్లెం వెంకటేశ్వర్లు, నాగరాజు, హనుమంతరావు, దాసరి సీతరాములు, ఉగ్గం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట, అక్టోబర్ 15 బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై ఆదివారం దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. సీఎం కేసీఆర్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సంబురాల్లో జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు, నాయకులు యార్లగడ్డ బాబు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, దారా యుగంధర్, రాయల నాగేశ్వరరావు, అబ్దుల్ జిన్నా, పగడాల రాంబాబు, చిట్టిబాబు, పండూరి వీరయ్య, ఎంపీటీసీ అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'మెచ్చా'కు అభినందనలు

మెచ్చాను అభినందిస్తున్న ఎంపీ నామా

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 15: బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతులమీదుగా ఆదివారం బీ ఫామ్ అందుకున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర్‌రావును ఎంపీ నామా నాగేశ్వర్‌రావు అభినందించారు. ఎమ్మెల్యే మెచ్చా వెంట బీఆర్ఎస్ యువజన నాయకుడు మోటూరి మోహన్ ఉన్నారు.

కేసీఆర్ మూడోసారి సీఎం కావాలి

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 15: ముచ్చటగా మూడోసారి కూడా బీఆర్ఎస్ రాష్ట్రంలో గెలిచి సీఎంగా కేసీఆర్ పాలన సాగిస్తారని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా వాసవీ అమ్మవారికి ఆయన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు , కేసీఆర్ పాలన పునరావృతం కావాలని కోరుతూ పూజలు చేశారు. ఈ పూజా వేడుకల్లో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జోనల్ క్రీడలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై

ములకలపల్లి, అక్టోబర్ 15: ములకలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి క్రీడలు ఆదివారం మూడో రోజూ కొనసాగాయి. ఆదివారం నాటి క్రీడలను ఎస్సై సాయికిశోర్‌రెడ్డి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి తమ లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం క్యాంప్ ఫైర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మంగళిగుట్టలో ఉచిత వైద్య శిబిరం

ములకలపల్లి, అక్టోబర్ 15: మండలంలోని ఆదివాసీ గ్రామమైన మంగళిగుట్టలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తాళ్లపాయ సర్పంచ్ బైటి రాజేష్ ప్రారంభించగా వైద్యులు కేపీ సత్యనారాయణరాజు రోగులకు పరీక్షలు చేశారు. క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు, క్లబ్ కార్యదర్శి రేపాక ప్రసాదరావు, అనుమోలు శ్రీనివాస్, వార్డు సభ్యులు మడకం సుశీల, గ్రామపెద్దలు పెనుబల్లి గంగులు, కొండ్రు చంద్రం, పెనుబల్లి ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బతుకమ్మల సందడి

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 15: మండల పరిధిలోని పలు గ్రామాల్లో బతుకమ్మల సందడి కొనసాగుతున్నది. మహిళలు బతుకమ్మలను తయారు చేసుకుని ఆలయాలు, మండపాల వద్దకు చేరుకుని పాటలతో సందడి చేస్తున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తున్నారు. తంగేడు, బంతి పూలకు గిరాకీ పెరిగింది.

నగదు పట్టివేత

అశ్వారావుపేట, అక్టోబర్ 15: ఎటువంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న నగదును ఆదివారం పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం తెల్లం భీమమ్మ కారులో దమ్మపేటకు వెళ్తున్నది. రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఆమె కారులో రూ.2,99,500 నగదు గుర్తించారు. నగదుకు ఆమె సరైన ఆధారాలు చూపకపోవటంతో సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

'మయూఖం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దిండిగల

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 15: చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడంలో కవులు, కళాకారులు అందిస్తున్న కృషి ఎనలేనిదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. అశ్వారావుపేటకు చెందిన కవి సిద్దాంతపు ప్రభాకరాచార్యులు రచించిన 'మయూఖం' పుస్తకాన్ని భానూదయ సంస్థ ఆద్వర్యంలో కొత్తగూడెంలోని జిల్లా గ్రంథాలయంలో ఆవిష్కరించారు. డీపీఆర్‌వో శీలం శ్రీనివాసరావు, జయవాసు, మడిపల్లి వెంకటేశ్వరావు, లెనిన్ శ్రీనివాస్, రాగా కుసువోల, గజల్ రాజేశ్, రామరాజు పాల్గొన్నారు.

మహా కనకదుర్గా.. విజయ కనకదుర్గ

అశ్వారావుపేట : అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట టౌన్: పూజల్లో భక్తులు

అశ్వారావుపేట, అక్టోబర్ 15: నియోజకవర్గ వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు ఆలయాలకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి ప్రసాదాలు స్వీకరించారు. గ్రామాల్లో భక్తుల కోసం ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. అశ్వారావుపేటలో అమ్మవారి మొదటి రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 15: మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో భక్తులు ఏర్పాటు చేసిన ఉత్సవ పందిళ్లలో కొలువుదీరిన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని నాయీబ్రాహ్మణ బజార్, పాతరామాలయం, చిన్నంశెట్టి బజార్, రజక బజార్, వడ్డెర బజార్, కాళింగుల బజార్, బీసీ కాలనీ, నందమూరినగర్, ఫైర్ కాలనీ, గుర్రాలచెరువు తదితర ప్రాంతాల్లో విద్యుత్ కాంతుల నడుమ అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

దమ్మపేట, అక్టోబర్ 15: మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా గ్రామాలు, ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నుంచి ప్రారంభమయ్యాయి. గణేశ్‌పాడులో విజయదుర్గ అమ్మవారిని తొలిరోజు దుర్గాదేవి అలంకారంలో అలంకరించగా భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ పురోహితులు సింహాద్రి నాగేశ్వరరావు, కేతి ముక్కల పవన్‌శర్మ, విజయమారుతిశర్మ ఆధ్వర్యంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భవానీ మాలధారులకు, భక్తులకు ప్రతిరోజూ అన్నదానం ఏర్పాటు చేశారు. 9 రోజుల పాటు అమ్మవారికి కుంకుమపూజలతో పాటు హోమాలు, పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. దాతలు గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు గణేష్‌పాడు విజయదుర్గ ఆలయంలో భవానీలు, మాలదారులకు ప్రతిరోజూ అన్నదానం ఏర్పాటు చేశారు. మందలపల్లి సాయిరాం నర్సరీ యజమాని వాసిరెడ్డి కృష్ణ, రాజీ దంపతులు అమ్మవారి నిత్యపూజకు అవసరమయ్యే ఇత్తడి కలశాలను గారపాటికి అందజేశారు. గంటా శివకిరణ్, యలవర్తి రాజా, అడపా వేణుగోపాల్, భవానీ మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

చంద్రుగొండ, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయంలో దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఆదివారం బాలా త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు వివిఆర్‌కెమూర్తి ఆధ్వర్యంలో నవరాత్రుల పూజలు నిర్వహించారు. పోకలగూడెం, రావికంపాడు , అయ్యన్నపాలెం గ్రామాల్లో దేవీ నవరాత్రుల పూజలు నిర్వహించారు. స్థానిక మహాలక్ష్మి ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మన్ చీదెళ్ల పవనకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 15: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు ఆదిలక్ష్మీ అమ్మవారుగా భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు తొమ్మిది అవతారాల్లో దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా వాసవీ అమ్మవారికి ఉదయమే అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పించారు.

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 15: దేవీ నవరాత్రులను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వాడవాడలో మండపాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయమే ఆయా గ్రామాల సమీపంలోని ముత్యాలమ్మ ఆలయాలకు మహిళ భక్తులు నీళ్లబిందెలతో వెళ్లి అమ్మవారికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండపాలకు చేరుకుని దుర్గామాతకు పురోహితుల వేదమంత్రాల నడుమ పూజలు చేశారు. శ్రీరంగపురంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు ఆధ్వర్యంలో విజయ దుర్గాదేవి ఆలయ 20వ శరన్నవరాత్రులను మహోత్సవాన్ని ప్రారంభించారు.